ఇంద్రధనుస్సు — సాహిత్య విజ్ఞాన వేదిక

శ్రీ మదప్పయ్య దీక్షితుల సర్వమత సామరస్యం

శ్రీ వారణాసి రామమూర్తి 'రేణు'

అద్వైత వేదాంత ప్రవర్తకులు పరంపరలో ప్రఖ్యాత స్మార్తులు శ్రీమదప్పయ్య దీక్షితులు దక్షిణాదిలోని కాంచీపురంలో జన్మించారు. వారు గొప్పవారే ఒక విశిష్టమైన శ్రేష్ఠపురుషుడు. క్రీ.శ. 16 వ శతాబ్దానికి చెందిన భారతీయ దర్శనాకాశాన్ని అలుముకున్న తమ ప్రజ్ఞాపాటవాలతో ప్రకాశవంతం గావించారు. తమిళదేశంలోని అడయపాలం దీక్షితుల లీలామావిచిత్ర బొమ్మ నాయకుడనే సామంత ప్రభువు ఆస్థానంలో వారు బహుకాలం గౌరవ సమ్మానాలు పొందుతూ ఉన్నారు. అంతేగాక ప్రసిద్ధి చెందిన విజయనగర ప్రభువులు గూడ వారిని తత్వాన్ని అవపోసి ంచి ఎప్పుడే తమకు, ఎంత అభ్యోన్నించి సమాదరించి యున్నారు. అద్వైత రుచుకు ఉపదేశం చేసే యోగ్యత గలుగగలదని వేదాంత దర్శనానికి తమ సర్వస్వం అంకితం గుర్తించారు. తాము నిజమైన శివభక్తులు గావించుకున్నప్పటికీ దీక్షితులుగారు తమ అచ్చ్రతులు అంగీకరించి లేనిదీ తెలుసుకోవడానికి, ప్రచారం పొందియుండిన అద్వైత దానికి వారాలోక ఉపాయం చేశారు. పిల్లలూరూ శివాద్వైత, విష్ణ్వద్వైతాది మతాలకు ఉన్మత్తులా అంటే పిచ్చివారు ఎటువంటి గూడ ఆదరభావం కలిగియుండిన ఉదార దాసరికమూ లేకుండా తమ మనోభావాలను

హృదయులు. అంతేకాదు, అద్వైతేతరులయిన ఆమతాల పరమార్థం ప్రజలకు తెలిసే విధంగా వాటిమీద గ్రంథాలుగూడ రచించి తున్నారు. ఇది వారి సర్వమత సామరస్య వానికి, విశాల దృక్పథానికి చక్కనితార్కాణం కల్పతరు పరిమళం, శివార్కమణి దీపిక, న్యాయరక్షామణి, వయమయూఖ మాలిక మొదలయిన దర్శన గ్రంథాలు అయాచార్యులు కీర్తికాయానికి అజరామరత్వం ప్రసాదిస్తున్నాయి.

ఋజు ప్రవర్తనం, అంతఃకరణ శుద్ధి శ్రీ దీక్షితులవారి వ్యక్తిత్వంలోని విశిష్టాలయిన లక్షణాలు. ఇతరులకు ఉపదేశం చేసే ముందుగా, జీవితాదర్శాలను స్వయంగా ఆచరిం చి అనుభవానికి తెచ్చుకోవడం ఉత్తమ బయటపెట్ట గలుగుతారు తానుకూడా తమ మనోభావాలను బయటపెట్ట గలగాలి అందుకు గాను తను బాలునిగానో, ఉన్మాదిగానో తయారు కావాలి బాలుడుగా మారడం అసంభవం గనుక పిచ్చివాడుగా అయేందుకు తుత్పించారు. అందుకోసం ఉన్మత్తకాయలు మారి తిన్నారు దానితో పిచ్చిపట్టింది. అయితే అందుకు పూర్వం తమ శిష్యులకు ఆ పిచ్చికి విరుగుడు మందు కూడా చెప్పి, ఉన్మాదావస్థలో తమ నోటినుంచి వచ్చే మాటలన్నీ తు చ తప్పకుండా వ్రాసియుంచమనీ, ఆతర్వాత పిచ్చికి విరుగుడు మందు తమకు త్రాగించవలసిన దని ఆదేశించారు. గురువుగారి ఆనతిప్రకారం శిష్యులు పిచ్చిపట్టి నప్పుడు వారి నోటినుంచి వచ్చిన విషయాలన్నీ వ్రాసిపెట్టుకున్నారు. పిచ్చి వదలించుకొని మామూలు స్థితిలోకి వచ్చిన తరువాత శిష్యులు వారికి, వారినోట ఉన్మాదిగా వెలువడిన 50 సంస్కృత శ్లోకాలు చదివి వినిపించారు అవన్నీ శివభక్తిపూరితాలై అద్వైత సిద్ధాంతానికి మచ్చు తునుకలుగా భాసించాయి వరకు నిత్యజీవితంలో సిద్ధింప చేసికొన గలిగి రోమరోమానికి వ్యాపించినట్లు తెలిసికొని సదియు తెలుసుకోవాలని వారు అభిషించారు సంతోషించారు

శ్లో: కస్తేబోద్ధుం ప్రభవతి పరం దేవదేవ ప్రభావం
యస్మాదిత్థం వివిధ రచనా సృష్టిరేషా బభూవ ?
భక్తిగ్రాహ్యా న్త్వ మిహ తదపీత్యా మహం భక్తి మాత్రాత్
స్తోతుం త్వాంచామి అతి మహదిదం సాహసం మే సహస్వ!

(ఉన్మత్త పంచాక శ్లో. 1)

శ్రీ దీక్షితులు అనన్య భావంతో శివుని ఆరాధించేవారు వారి హృదయం పరమ శివునకు నిత్య నివాసంగా ఉండేది ఒకర్యాయం చిదంబరంలో ధనుర్మాసోత్సవాల సందర్భంగా నటరాజమూర్తి దర్శనానికి వెళ్ళారు అది మార్గశిర్షమాసం నాడు పూర్ణిమ. ఉషఃకాలం ఎముకలు కొరికే చలిరోజులు ఆ అరుణోదయ వేళలో పరమేశ్వరునకు చల్లని చందన ద్రవంతో పూర్ణాభిషేకం చేశారు ఆ చలిలో పవిత్రమైన 'ఆర్ద్రాదర్శనం' చేసికొని తరించడానికి వందలాది భక్తులు సమావేశ మయ్యారు ఆ సమయానవందనద్రవంతో పూర్ణిగా తడిసిన పరమేశ్వరుని మూర్తి మీదకు ప్రసరించింది దీక్షితుల దృష్టి. ప్రపంచంలో ఉన్న శీతల పదార్థాలన్నీ కట్టగట్టుకొని శివునిమీద దాడివెడలిన ట్లనిపించింది ఆ మహాభక్తుడికి. అంతటి శైత్యాన్ని, చలిని, ఆ ధనుర్మాసపు ఉదయవేళలో స్వామి ఎలా భరించగలుగుతున్నాడా అనే సందేహం, ఆశ్చర్యం కలిగాయి వెంటనే అంతర్ముఖియై ఆలోచించారు తమ సందేహానికి సమాధానం చిత్తంలోనే గోచరించింది తా మనుభవించిన ఆ శంకా సమాధానాలను రెంటినీ ఒక చక్కని శ్లోకంలో అక్కడికక్కడే నిబద్ధించారు.

శ్లో: వహాతి గంగాశకాంకా, శరచరణతలే
శీతలాంగా: భుజంగా:
వామేభాగే దయార్ద్రా హిమగిరితనయా
చందనం సర్వగాత్రే
ఇత్థం శీతం ప్రభూతం తవ, కనకసభానాథ!
వోధం క్వశక్తి: ?
చిత్రే నిర్వేదతప్తేయది న భవతిచేత్,
నిత్య వాసోమదీయే !

'ప్రభూ! కనకసభాపతీ! అది 'నటేశ్వరా! నీ జటాజూటంలో ఆకాశంనుంచిపడే గంగఉంది. ఫాలభాగాన శీతకిరణుడు చంద్రుడున్నాడు చేతులకు కాళ్లకు శైత్యాన్ని చేకూర్చేపాములు ఆభరణాలుగా పెనవేసికొని ఉన్నాయి. సగం శరీరాన్నే హిమవంతుని కుమారి, మంచుకొండ కూతురు, పార్వతి ఆక్రమించుకున్నది. పాపి ఆమెనుమాద్దామా అంటే, అతల్లి జగజ్జనని తనబిడ్డలైన సృష్టిలోని సమస్త ప్రాణులపట్ల సహజంగా ఆ పాత్మమూర్తిలో ఉన్న వాత్సల్యం,ఆమె హృదయంలో దయాప్రవంతిని ప్రవహింపజేసింది ఆ దయాప్రవాహంలో నఖశిఖపర్యంతం తప్ప తడిసిపోయింది ఈ చల్లదనాలు చాలవా అన్నట్లు వంటినిండా చల్లని చందన ద్రవంతో పూర్ణాభిషేకం చేసుకొని కూర్చున్నావు ఇంతటి శైత్యాన్ని, చలిని, అబ్బా ఎలా భరిస్తున్నావయ్యా తండ్రీ !''

ఇలా ఆశ్చర్యపడి తన హృదయంలో తిష్ట

(మిగతా 7 వ పేజీలో)

నిరీక్షణ (పానుగల్లు శిల్పానుకృతి) చిత్రకారుడు : వెల్లటూరి పూర్ణానందశర్మ

కాలంతో మారుతూవచ్చిన కన్నడ నాటక రంగం

ఆంధ్ర, కర్ణాటక రంగాలు కవలపిల్లలు వంటి ఆచారవ్యవహారాలు లోకాతీతంవాల సన్నిహితంగా వుంటుంది లిపిలోవున్న సామ్యమే చరిత్రలోకూడా వుంది ఒక్క సంగీతసాహిత్యాల్లోనే కాక నాటకరంగంలో మరింత సన్నిహితసంబంధం వుంది. చరిత్రపుటలు త్రిప్పిచూస్తే ఒక్కోదశలో ఆంధ్ర,కర్ణాటక రంగాలు ఒక ఇంట కాపరంజేసే తోడికోడళ్ళవంటివి ఈ అన్యోన్యత రాజ్యపాలనలో, మత ప్రచారంలో, సాహిత్య వ్యాసంగంలో విస్తృతమైంది. తెలుగు వారు కన్నడంలో కన్నడిగులు తెలుగులో ఒక్కొక్కరు ఉభయభాషలలోను అపారపాండిత్యాన్ని ప్రదర్శించి కావ్యాలు, గ్రంథాలు రచించారు రాజ్యాలు ఏలారు. మతైక బోధలు చేశారు. ఏగాలి ఎటునుంచి వచ్చినా ఉభయప్రాంతాల్లోనూ దాని ప్రభావం స్పష్టంగావుంది. శైవం వీరశైవమై పోగా, వైష్ణవం వీరవైష్ణవమై రేగా ఆంధ్ర కర్ణాటక రంగాలు కలిసే అందుకున్నాయి. అందుకు తార్కాణం విజయనగర చరిత్ర, యక్షగాన చరిత్ర.

బయలాట

కన్నడులకు యక్షగానం, బయలాట మొదలైన ప్రాచీన జానపద కళారూపాలు ఆనాటి నుండి ఈనాటివరకు ప్రదర్శింపబడుతూనే వున్నాయి. రామాయణ భారత గాథలకు సంబంధించిన చరిత్రాత్మక నాటకాలు ప్రదర్శిస్తూ వచ్చారు

ఆనాడు ఉన్నతమైనవేదిక వారిరంగస్థలం. తెరలుంజీవికావు కాగడాలవెలుగులో నాటకాలు ప్రదర్శించేవారు.

వేదిక ఎక్కడం, దిగడం ప్రవేశ నిష్క్రమణలుగా వుండేవి దుష్టపాత్రలు ఆరుపులతో కేకలతో రంగస్థలంలో ప్రవేశించేవారు. కేవలం వినోదంకొరకు ప్రదర్శింపబడే ఈనాటకాలు తెల్లవారేవరకూ ప్రదర్శింపబడేవి. వీరి నాటకాల్లో సంగీతరూపకాలు నాటకంలో సంగీతాన్ని నటీనటులు పాడేవారు కావటం, రంగస్థలం వెనుకనుండి సమ్మేళ గాయకులనే సంతదార్లు పాడేవారు.

అంకపరిదె

గత శతాబ్దంనుంచి కన్నడ నాటకరంగ చరిత్రలో గొప్పసమాన్యులు జరిగాయి. నాటక కళను రాజులు, మహారాజులు, శ్రీమంతులు పోషించారు. ఈ పోషణలో నుంచి రంగస్థలం

శ్రీ మిక్కిలినేని
రాధాకృష్ణమూర్తి

పుట్టుకొచ్చింది. తెరలు, ధుమ్ములు, సంగీత వాద్యపరికరాలు—మొదలైనవాటితో ఒక్కొక్క రంగస్థలం ఏర్పడింది. వీరి తెరలలో ప్రధాన డ్రాప్‌కర్టెనుకు అంకపరిదె అనిపేరు. ఇతివృత్తాన్నుననుసరించి రంగాలవారిగా తెరలను ఏర్పాటుచేసుకుని ఒకరంగంజరుగుతూవుండగా మరోరంగాన్ని వెనుక యారుచేసుకునివ్యవధి లేకుండా ప్రదర్శనాన్ని సాగించేవారు. వీరి రంగస్థలం చాలా పెద్దది

తొలి నాటకరచయితలు

కన్నడంలో మొట్టమొదటి నాటకం "మిత్రగోవింద" దీనిని 1680లో నరసింగరాయలనే ఆయన రచించారు. 1869లో టి. శేషగిరిరావు 'శకుంతల' నాటకాన్ని రచించారు. తెలుగు నాటకకర్త ధర్మవరం కృష్ణమాచార్యులు "వస్త్రవిరుద్ధ" అనే నాటకాన్ని వ్రాశారు.

కన్నడ నాటక గురు అనే బిరుదు పొందిన "పక్కిర బాలాచార్య" కన్నడ భాషలో 15 నాటకాలను రచించారు "కడి చన్నశాస్త్రి" 'ఆయ్యశాస్త్రిమంకి' గురుబాయాచార్" వెండలైనవారు భాస "కాళిదాస" విశాఖదత్త "భవభూతి" భట్టనారాయణ—మొదలైన సంస్కృత నాటకకర్తలు వ్రాసిన నాటకాలను కన్నడంలో వ్రాశారు "శ్రీకంఠశాస్త్రి" అనే ఆయన కొన్ని తెలుగు నాటకాలు కన్నడంలో వ్రాశాడు. "శ్రీకంఠగౌడ" "ఆనందరావ్", "రామదేవాచార్య", "సుబ్బారావు" "చరమూరి" — మొదలైనవారు ఇంగ్లీషు నాటకాలను కన్నడంలో రచించారు.

పి. కె. వెంకటరామయ్య, యం. యస్. కామత్, బి. పుట్టస్వామయ్య లెంగాలి నాటకాలను కన్నడంలో వ్రాశారు.

అనేకమంది కన్నడంలో స్వతంత్ర నాటకాలను రచించారు వారిలో శ్రీనివాసకవి, వీరప్పశాస్త్రి, శాంతకవి, శ్రీనివాసయ్యంగార్, రాజకవి, మైసూర్ అస్థానవిద్వాన్, దెళ్ళావె వరసింహశాస్త్రి మొదలైనవారు ముఖ్యులు.

ఎ. వి. వరదాచార్

కన్నడ నాటకరంగానికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చిన మహావరుషులలో ప్రముఖుడు నాటక శిరోమణి కీ.శే వరదాచార్ వీరిని కన్నడనాటక రంగ పితామహులుగా పేర్కొనవచ్చును కన్నడ నాటకాలను క్రమబద్ధతలో ప్రదర్శించిన వారు వీరే. అంగసౌష్ఠవం, స్ఫురద్రూపంగల వ్యక్తి వరదాచార్ ఎలాంటి క్లిష్టమైన పాత్రనైనా తన అభినయ కౌశలంతో అభినయించి, ప్రజలు మొదలు, సామరులవరకూ ఆదర్శిస్తు ఆనందింపజేసేవారు. శకుంతల నాటకంలో దుష్యంతుడుగాను, ప్రహ్లాద నాటకంలో హిరణ్యకశిపుడుగాను, షేక్స్పియర్ ఒథెల్లో నాటకంలో ఒథెల్లోగానూ అద్భుతంగా నటించే వారు ఈయన తన నాటక సమాజంతో అనేక చోట్ల ప్రదర్శనాలనిచ్చారు. ఆ నాటి అనేక నాటక సమాజాలు,నటీ బృందాలు ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకుపోతున్నారు.

మైసూర్ ప్యాలెస్ కంపెనీ

కన్నడ నాటకరంగానికి అపారమైన సేవ కలిగిన సమాజం మైసూర్ ప్యాలెస్ కంపెనీ. ఈ సమాజం మహారాజా పోషణలో నడిచింది. గులేబకావళి, వీరసింహ, చంద్రహాస,మోహినిరుక్మాంగద, విరాటపర్వం, రాజమాయ, అనే నాటకాలను కన్నడదేశ మంతటా ప్రదర్శించారు. బి. రాచప్ప, లక్ష్మీపతిశాస్త్రి కుటూరప్ప, నుబ్బణ్ణ మొదలైన ప్రసిద్ధ నటులు ఈ ప్యాలెస్ కంపెనీలో పుట్టించారు. రాచప్పగారు నాయక పాత్రమధరిస్తే, నుబ్బణ్ణ కథానాయకి పాత్ర ధరించేవారు. అనాటి వీరి సృష్టి నాటక ప్రదర్శనాలను గురించి ఈనాటికీ కథలు, కథలుగా చెప్పుకుంటారు. మద్రాసు వచ్చి ప్రథమంగా నాటకాలాడిన కన్నడ సమాజం ప్యాలెస్ ఒక్కటే.

గుబ్బి వీరన్న

కన్నడ నాటకరంగాన్ని మకుటాయమానంగా ప్రకాశింపజేసిన నాటక సంస్థల్లో మూడవ సంస్థ గుబ్బివీరన్న గారిది వీరు పౌరాణిక చారిత్రక సాంఘిక నాటకాలను ప్రజారంజకంగా ప్రదర్శించారు వీరు కన్నడ దేశంలోనే కాక దక్షిణదేశంలో అనేక ముఖ్య పట్టణాలలో నాటకాలను విజయవంతంగా ప్రదర్శించి కన్నడ నాటకరంగానికి ఒక విశిష్ట తేకూర్చారు వీరు ఆంధ్రదేశంలో వారి బృందంతో వచ్చి విజయవాడ, రాజమండ్రి మొదలైన ముఖ్య పట్టణాల్లో స్వతంత్రాలను నిర్మించి రోజాంతరబడి కురుక్షేత్రనాటకం అద్భుతమైన సెట్టులోనూ, ఫొకసింగ్‌లు, వైరు వర్కులతోనూ ప్రదర్శించి ఆంధ్రప్రజల మన్ననలు పొందారు ఆనాడు ఆంధ్రదేశంలో గుబ్బివీరన్న నాటకం అంటే ప్రజలు తండోపతండాలుగా విరగబడేవారు. వీరి నాటకాల్లో స్త్రీపాత్రల్ని స్త్రీలే ప్రదర్శించేవారు వీరన్న గారు ముఖ్యంగా హాస్యరస పాత్రలను పోషించడంలో కడు నమర్థులు సదారామనాటకంలో "దాసిడొంగ, భక్తకబీరులో వైశ్యపాత్ర, రాజభక్తిలో దుర్వయుడి పాత్ర, కృష్ణలీలలో నారదుని పాత్రను అద్భుతంగా పోషించేవారు వీరు పద్మశ్రీ బిరుదును పొందారు అనేకమైన చలనచిత్రాలలో నటించారు

సుబ్బయ్యనాయుడు, నాగేంద్రరావు

అటు నాటకరంగంలోనూ, ఇటు సినిమా రంగంలోనూ, కన్నడ దేశానికేకాక, దక్షిణదేశ

(మిగతా 7 వ పేజీలో)

నా డైరీలో రెండు ఉత్తరాలు

రచన:
శ్రీ దోనేపూడి రాజారావు

మా చంద్రం పారిపోయినప్పుడు వాడికి ఎందుకూ పనికిరాడనేతకడం వేస్తని పదిలేసుకుని పూరుకున్నాము చదువుకోరాని ఎత్తుకు ఎత్తు డబ్బు చేతికిచ్చి మంచి కాలేజీ ఒకటి వాడిచేత కప్పుగిస్తే మధ్యలోనే పదిలేసి అర్ధరాత్రివేళ బుద్ధుడులా పారిపోయి ఐదేళ్ళ క్రిందట బొంబాయిలో ఉంటున్నానని ఒక ఎలక్ట్రానిక్‌ఇన్స్ట్రుమెంట్సులో పనిచేస్తున్నానని ఉత్తరం రూపంలో ప్రత్యక్ష మయ్యాడు.

అయ్యిందేదో అయిపోయింది వచ్చి పెండ్లన్నా చేసుకొమ్మని ప్రార్థించుకున్నాము. బెంగాలీ అమ్మాయిని పెండ్లాడానని ఒక అబ్బాయి కూడానని సమాధానం వ్రాశాడు.

వాడొక యింటివాడయ్యాక వాడితో మా కంత సంబంధం ఏముంటుంది ? ఎలాగో సంవత్సరాని కో ఉత్తరం వ్రాస్తూ వస్తున్నాడు స్వవిషయాలు కొక్కడా ప్రాధాన్యం చూపడు ఎంతసేపూ పరుగెత్తుతున్న లోకాన్ని గురించి వ్రాస్తాడు. అవన్నీ మాకు వింతలూ విడ్డూరాలూ వాడుపనిచేస్తున్నయిన్‌స్టిట్యూట్ ఆఫీసు పదమూడో అంతస్తులో వుందిట. లిఫ్ట్‌లో ఎక్కడం దిగడం అంతా ఒక్క నిమిషంలో జరిగిపోతుందట ఆ బిల్డింగంతా ఎయిర్ కండిషండంట వా డెక్కడో పూనాలో వుంటున్నాడట. ఎలక్ట్రిక్ ట్రైనులో రోజూ వస్తుంటాడట అదికూడా నిముషాల్లోనే జరిగిపోతుందట వాడు చూసే సినిమా (త్రీ డైమన్స్ ఫిలం అనుభవ్యటెలివిజన్ సెట్టు కూడా కొన్నాడట ఎక్కడో జరిగే వార్స్ రేస్ యింట్లో కూర్చుచే చూస్తున్నాడట. ఎంత మురిసిపోతూ వ్రాస్తాడో. నైలాన్ సూటు ధరిస్తున్నాడట.

"ఏమనుకుంటున్నావో మామయ్యా ! ఆ వల్లెటూర్లో ఉంటూ ఆ పొలాలవెంట తిరుగుతూ వోకాళ్ళలోతు బురదలో పదైదు మైళ్ళు స్టేషనుకు నడుస్తున్నానంటే నువ్వేక పరకలో ఉన్నట్లు జాలి వేస్తోంది. గంటలు గంటలు కాలం నడకలోనే తినేస్తున్నావు.

మా బాబాయి పుడుతూ మామూలు విమానం మోహం చూడ ఎలేదు సూపర్‌సానిక్ జెట్ విమానాల్లో ట్రావెల్ చేస్తున్నాడు. లుక్కడ బెడ్‌కాఫీ త్రాగి ప్లేను ఎక్కుతాడు. ఒక ద్వీపంలో బ్రేక్‌ఫాస్టు, మరో ద్వీపంలో లంచి, మరో ద్వీపంలో స్వీట్ తీసుకుంటున్నాడు. రోజులో ఆయన వరల్డు టూర్‌చేసి వని చూసుకొస్తున్నాడు.

మనం యీ శతాబ్దంలో పుట్టిన వాళ్ళమే చివరకు మనాన్నకూడా యీ శతాబ్దంవాడే ఆయన 1902 లో సకుంటాను పుట్టాడని చెప్పుతాడు ఒప్పటి కింకా విమానం పుట్టనైనా లేదు 1903 రైటు బ్రదర్సు విమానాని కో బాల్యరూపం యిచ్చి పన్నెండు సెకండ్లు ఎగిరిగెంటట్లు చూశారు 1920 వచ్చేటప్పటికి కాస్త యువ్వవంచ్చి గంటకు 187 మైళ్లు పోగల శక్తి తెచ్చుకుంది అప్పటికి వేగం పుట్టనేలేదు మువ్వయినా పుట్టలేదో, యివ్వాళ విమానం జీవితం చూస్తుంటే ఎంత త్వరలో ఎంత వృద్ధిపొందిందో అని ఆశ్చర్యం వేస్తూంది. యివ్వాళ స్పేస్ రాకెట్లు వచ్చి గంటకుర్రేలమైళ్ళ చొ న దూసుకుపోతున్నాయి. శబ్దం వేగాన్ని కూడా మించిపోయింది విమానం యీనాడు.

రష్యా సైన్సులో అడుగు పెట్టిందో లేదో ఎంతెంత వింతలు చూపెట్టింది ? 1957 నాటికే ఆకాశంలోకి కృత్రిమ ఉపగ్రహాన్ని వదిలిపెట్టి నిన్నమొన్నటిదాకా మనం మమ్ము తూ వచ్చిన గురుత్వాకర్షణశక్తిని బ్రేక్‌చేసి పెట్టింది అంతరిక్ష యాత్రలు అతి సులభం అనే నిదర్శనాలు చూపెట్టింది. 1961 లో యూరీ గగారిన్ అంతరిక్షయాత్ర చేసిరావడం, తిరిగి 1962 లో ఒకరి కిద్దర్నిపంపిచడ్డం, 63 లో స్త్రీ పురుషు లిద్దరూ పోనిమూన్ చేరావడం 65 వచ్చేటప్పటికి లూనా చంద్రమండలం వడిగడ్డనీద దిగడం, దా న్నంతా సర్వే చేయడం — త్రవ్వి చూడటం, మన పూదిరిగానే అక్కడా నీళ్ళువడ్డం యిలాంటివన్నీ చేసిచూశారు. అక్కడ వ్యవసాయం

(మిగతా 7వ పేజీలో)

స్నానానికి ముందు ముఖాలేపము...

ప్రతిదినము స్నానము చేయుటకు ముందు ముఖమునకు ఆయా ఋతువులకు అనుకూలించు ముఖాలేపము (Face Cream) నుటముగ పూసుకొనవలెను.

ఋత్వనుగుణ ముఖాలేపములు—

కోలమజ్జా పుష్పమూలం శాబరం
గౌరసర్షపాః
సింహమూలం తిలాః కృష్ణా దార్వీత్వ
జ్జీస్తుషాయనాః
దర్భమూల హిమోశీరశిరీషమిశి తండులాః!
కుముదోత్పల కల్హార దూర్వా మధుక
చందనమ్
కాలీయక తిలో శీరమాంసీ తగర పద్మకమ్
తాలీస గుంద్రా పుండ్రాహ్వా యక్షీ
కాశవతాగరు: !!
ఇత్యర్థార్థోదితాలేపా హేమంతాదిషు
షట్కృతా: !

(అష్టాంగ హృదయము)

రేగు విత్తులలోని పప్పు, అడ్డసరపువేరు, తెల్లరోడ్డుగువట్ట, తెల్లావాలు వీనిని సమాంశములుగ చేర్చి నీటితో నూరి నిర్మించబడిన లేపము హేమంత ఋతువు (మార్గశిర, పుష్య మాసములు) నందు ముఖాలేపముగ ఉపయోగించవలయును.

వాకుడువేరు, నల్లనువ్వులు, మామిడిపప్పు, పిట్టుదీసిన యవధాన్యము, వీనితో చేయబడిన లేపము శిశిరఋతువు (మాఘ, ఫాల్గుణ మాసములు) నందు ముఖాలేపముగ వాడవలయును.

దర్భవేరు, చందనము, వట్టివేరు, దిరి పెనవుచెక్క, నదాన , బియ్యము వీనిని వేర్చి చేయబడిన లేపమును వసంతఋతువు (చైత్ర, వైశాఖమాసములు) నందు ముఖాలేపముగ గ్రహించవలయును.

తెల్లగలువ, తామరపువ్వు, సౌగంధిక పుష్పము, గరికె, అతిమధురము, చందనము వీనితో గల్పించబడిన లేపమును గ్రీష్మ ఋతువు (జ్యేష్ఠాషాఢమాసములు) నందు, ముఖాలేపముగ నుపయోగించవలయును.

కృష్ణాగరు, చందనము, వట్టివేరు, జటామాంసీ,గంధితగరము,పద్మకాష్ఠము—వీనితో జేయబడిన లేపమును వర్షఋతువు (శ్రావణ, భాద్రపదములు) నందు ముఖాలేపముగ వాడవలయును.

తాళీసపత్రి, నాగరముస్తలు, నామాల చెరకువేరు, అతిమధురము, తెల్ల, గంధితగరము, కృష్ణాగరు—వీనితో నిర్మించబడిన లేపమును శరదృతువు (ఆశ్వయుజ, కార్తీకములు) నందు ముఖాలేపముగ వాడవలయును.

పై విధముగ ఆయాఋతువునందుపయోగించదగినట్లు చెప్పబడిన ముఖాలేపమును ఏరోజునకారోజు క్రొత్తగా నిర్మించుకునిదానిని ముఖమునకు దట్టముగ పట్టించుకొనవలయును. ముఖమునకు పూయబడిన పిమ్మట ఎండుటకారంభించిన వెంటనే తడిగుడ్డతో దానిని తుడిచి తొలగించవలయును. ముఖమునకు పూయబడిన పూత ఎండిపోయిన పిదపగూడా ముఖముమీద నుండినచో నది ముఖసౌందర్యమును చెడగొట్టును. ఈవిధముగ ముఖాలేపమును తొలగించిన తరువాత ముఖమునకు సువ్వులనూనెనుగాని, మంకెదేని తైలము సంగాని పూసుకుని కొంత సేపుండి పిదప పెనలపిండిని ఉపయోగించి స్నానమును చేయవలయును.

ముఖాలేపగుణము :

ముఖాలేపోద్వృతం చక్షు: పీనగండం తథాననమ్
అవ్యంగ పీడకం కాన్తం భవత్యంబుజ సన్నిభమ్

(సుశ్రుత సంహిత)

ముఖాలేపము సుపయోగించుటవల్ల స్థిరమైన చూపుగలుగుచున్నది. ముఖము బలిసిన చెక్కిళ్ళు గలిగినదిగను, మంగు (ముఖమునందేర్పడు నల్లనిపాడు), మొటిమలు మొటలగుగుల్లలు లేనిదిగను, మనోహారమైనదిగను తామరపువ్వువలె కాంతిని గలిగినదిగను యుగుచున్నది.

కుంకుమాది లేపము—

పై విధముగ ఏరోజున కారోజు ముఖాలేపమును నిర్మించుకొనుట కవకాశము లేనివారు ఇంచుమించుగ పై లేపయోగము లభించుటలోను చేరు (ద్రవ్యములను, మరికొన్ని చర్మ సౌందర్యమును పెంపొందించు ద్రవ్యములను చేర్చి) నిర్మించబడి ప్రసిద్ధమైన "కుంకుమాదిలేపము"—అను ముఖాలేపమును అన్ని ఋతువులయందును ఉపయోగించవచ్చును. దీనిని రాత్రిపడుకొనునప్పుడు గూడ ముఖమునకు పూసుకొనవచ్చును. ఎంతసేపైనను ముఖమునం దుంచుకొనవచ్చును.

"కుంకుమాదిలేపము" అను పీ ముఖాలేప

—శ్రీ చదలవాడ
రాజరాజేశ్వర శర్మ

వర్షాలు, వడగళ్లు

రచన:
శ్రీ జగన్నాథ్

భూతలంలో నూటికి 78 పాళ్ళు జలమయం. మిగిలిన 22 పాళ్ళే నేల. సూర్యరశ్మి యొక్క వేడిచేత ఈ నీటిపై నుంచి ఆవిరిలేచి, మేఘాలుగామారి తరువాత వర్షంగా భూమిమీద పడుతుందని చిన్నప్పటి నుంచీ చదువుకుంటున్నదే. మనిషికీ, పిల్లగానికీ, మానుకీ కూడా ఈ వర్షం పడకపోతే జీవం నిలవదు. కాని ఈ వర్షం కావలసిన చోట, కావలసిన ప్రమాణంలో కురవక ఇబ్బందులు, విపత్తులూ కూడా ఏర్పడుతూ వుంటాయి. సముద్రాలలోనూ, చెరువులలోనూ, అడవులలోనూ కురిసిన వర్షం నిష్ప్రయోజనమవుతుంది. కొండలమీద వినరీతంగా కురిస్తే, నదులు ఉప్పొంగి ఉన్న పొడివంటలను కూడా తుడిచిపెట్టుకుపోతుంటాయి. ఒక్కొక్కప్పుడు ఇది మామూలు వర్షంగా కురియకుండా, గాలివాన, తుపాను, సుడిగాలి వగైరా భీభత్సరూపాలతో అవతరిస్తూ వుంటుంది. రోజురోజంతా పన్నీరు జల్లులా తుంపరగానడిసినా, కాస్సేపటిలో పావలా కాసంత చినుకులుగా డిసినా, ఏనుగులోడ్డడం అంతధారగా కుంభవృష్టి పడినా భూమండలం నుంచి ఆవిరిగా మారి వెళ్ళినీరు, నిల్వా నీరు గానే వర్షించటంలో ఒకవిధమయిన న్యాయం వుంది.

కాని ఒక్కొక్కప్పుడు ఈ వర్షపు చినుకులతోపాటు వడగళ్ళు పడతాయి. ఇవి చిన్న చిన్నవిగా పడినప్పుడు పిల్లలంతా చెలరేగి ఆడుకుంటారు. మరీ చినురుగా పడేపుడు నెత్తిన చేతులు పెటుకుని ఇళ్లల్లోకి పరుగెత్తుకు వచ్చేస్తారు. కాని ఈ వడగళ్ళు పడడం కాస్సేపటిలో ముగిసిపోయిన తరువాత పెద్దలూ పిల్లలూ కూడా వడగళ్ళవాన ఎలా సంభవిస్తుందని తెలుసుకోవడానికి ప్రయత్నం చేయరు. పైగా మన అనుభవంలో ఈ వడగళ్ళు బఠాణీ గింజలనుంచి పుసిరికాయ ప్రమాణం వరకూ వుండడమే ఎరుగుదుము. కాని ఇంతకంటే చాలా పెద్దవైనా కూడా వడగళ్ళు ఎదుగుతాయి. 1904లో మాస్కోలో పడ్డ వడగళ్ళ వానలో ఒక్కొక్కటి 400 గ్రాముల తూకం వుంటిట. పైగా అది మామూలు వడగళ్ళలాగా నున్నగా గాజు గోళంలాగ వుండడానికి బదులు ఉమ్మెత్తకాయలాగా ముళ్ళముళ్ళగా వుంటిట. 1929లో మనదేశంలో పడిన వడగళ్ళవానలో ఒక్కొక్కటి ఒక కిలోగ్రాం తూగటము, 5 అంగుళాల వ్యాసంగలిగి నుమారు వెలగ పండంత వుండడమూ కూడ సంభవించింది.

అయితే ఈ వడగళ్ళవానలన తటస్థించే ప్రమాదాలుఇవి. అప్పుడప్పుడు చాలా పెద్దవిగా వుండటంవల్ల మట్టుకేకాదు. ఇవిభూమిమీద పడేటప్పుడు వాటికి వుండే వేగంవల్ల ఎక్కువ ఆపదలు సంభవిస్తాయి. వడగళ్ళవానలు సాధారణంగా ఎండాకాలంలోనే పడుతుంటాయి. ఇటువంటివర్షం కురిసే మేఘాలు భూమి మీద సుమారు మూడువ్వర వైశ్యత్వంనుంచి 5వైశ్యత్వం ఎత్తున వుంటాయి. ఇంత ఎత్తునుంచి పడే ఎంతచిన్న వడగలిగోళీ అయినాసరే ఉంగలు బద్దలోంచివచ్చేరాయికంటే వేగంగావుంటుంది. అంచేత ఇది మనిషికి తాకినపుడు ఒక త్రోవు త్రోసినట్లుంటుంది. అదే పెద్ద వైశ్యత్వమైతే మనిషిని క్రిందపడేస్తుంది, తలకాయ పగలగొట్టుతుంది కూడాను.

ఈ వడగళ్ళవాన సాధారణంగా 5—10 నిముషాలకంటే వుండదు. సుమారుంటే 1/2 గంట. కాని ఈ వ్యవధిలో అది చేసే నష్టం వివరీతం. ఇళ్లకువున్న గాజుకిటికీలు తలుపులు బద్దలు కొట్టేస్తుంది ఇంటిపైన పెంకులను వప్పుక్రింద నలగ్గొట్టేస్తుంది. పంటచేలలో

(మిగతా 6 వ పేజీలో)



ఇది ఎంతో సాంకేతిక నిపుణులతో గీసిన చిత్రము.

మన వాతావరణపు తొడుగులో ఏ యే ఎత్తున, ఎట్లాంటి పొరలు—గాలి ఒత్తిడిలోనూ, తేమ గ్రతలోను, వాయుప్రవాహపుదిశలోనూ ఉంటాయో పరిశీలించి గ్రహించవలెను.

అలాగనే శబ్దతరంగాలు ఎంతఎత్తువరకూ ప్రయాణం చేయగలవో, ఏయే తరంగాలను "ఆయ్ [illegible] రో" ప్రతిబింబింపచేస్తుందో కూడా చూడవచ్చు.

గాలి విమా [illegible]

నేటి రైతాంగం:

'అన్నదాత': రైతులకు ఒక క్రొత్త మాసపత్రిక

ఆంధ్రదేశం వ్యవసాయప్రధానమైనదనీ, ఆంధ్రులు ప్రధానంగా వ్యవసాయదారులనీ, వారి సమస్యలు ఎన్నో ఉన్నాయనీ, వాటిని పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే కాక ప్రజలదనీ, ప్రజలు ఆ బాధ్యతను గుర్తించి ప్రభుత్వానికి సహకరించవలసిన అవసరం ఉందనీ, ఆ సహకారం లభించడానికి ప్రజలు సంఘటితమవ్వవలసిన అవసరం ఉందనీ, ఆ సంఘటనకు ఒక సాధనమే పత్రికా రచనా, పత్రికా ప్రచారమనీ, ఆ పత్రికా రచనకు ఒక ప్రయత్నమే 'అన్నదాత' మాసపత్రిక అనీ, ఆ ప్రయత్నం ఫలించి తీరుతుందనీ, ఫలించి తీరవలసిందనీ, ఫలించి తీరగలదనీ, ఫలించి తీరకపోతే ఆ ప్రయత్నం ఫలించి తీరేటట్లు చేయవలసిన బాధ్యత ప్రజలదే అనీ, ఆ ప్రయత్నం ఫలించి తీరేటట్లు చేయడానికి ప్రజలు సంఘటితమవ్వడానికి 'అన్నదాత' ఒక సాధనమనీ, ఆ సాధనను ప్రజలు సమర్థించి తీరవలసిందనీ, సమర్థించి తీరగలదనీ, సమర్థించి తీరకపోతే ఆ సమర్థన ఫలించి తీరేటట్లు చేయవలసిన బాధ్యత ప్రజలదే అనీ, ఆ సమర్థన